




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 4 జూలై 2025


# గణిత టీచర్ గా మారిన కలెక్టర్



మిగతా 4లో

## సిగాచి పరిశ్రమ వద్ద విచారణ ప్రారంభించిన నిపుణుల కమిటీ

### ప్రమాదంపై అధ్యయనానికి రంగంలోకి నలుగురు సభ్యులతో బృందం



సంగారెడ్డి జిల్లా మేజర్ న్యూస్ : పటాన్చెరు పరిధిలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఇటీవల చోటుచేసుకున్న ఘోర రసాయన పరిశ్రమ ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు దిగింది. ఈ ఘటనపై సమగ్ర విచారణకు నలుగురు సభ్యులతో కూడిన నిపుణుల కమిటీ బృందం బుధవారం సంఘటన స్థలాన్ని సందర్శించింది. సిగాచి పరిశ్రమ వద్ద తీవ్రంగా ధ్వంసమైన యంత్రాలు, కాలిన మౌలిక వసతులను పరిశీలించిన కమిటీ సభ్యులు అక్కడి భద్రతా వ్యవస్థలపై కీలక పరిశీలన జరిపారు. పరిశ్రమలో కార్మికుల భద్రత కోసం విధించిన నిబంధనలు పాటించారా లేదా అన్న అంశంపై వారు లోతుగా విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీకి చెందిన ఒక అధికారి మాట్లాడుతూ... "ఇది ఒక దుర్మార్గమైన ఘటన. భద్రతా నిబంధనల్లో లోపాలున్నాయేమో అనేది మా పరిశీలన అనంతరం స్పష్టమవుతుంది. మేము నెల రోజులలోపే పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తాం," అని తెలిపారు. కమిటీ బృందం పరిశ్రమ యాజమాన్యంతో పాటు ఘటనకు ప్రత్యక్ష సాక్షులైన కార్మికులతో కూడా మాట్లాడనుంది. వారి వాంగ్మూలాలను సేకరించి, భద్రతా ప్రమాణాలు, నిర్వహణ విధానాలపై కీలక విశ్లేషణ చేపట్టనుంది. నిపుణుల నివేదిక ఆధారంగా ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించనున్నారు. పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం మరింత దృష్టి సారించనుందని సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## గంజాయి విక్రయిస్తున్న

# నలుగురు అరెస్టు రిమాండ్

- ✦ 100 గ్రాముల మాదక ద్రవ్యం స్వాధీనం
- ✦ అక్రమంగా సేవించినా అమ్మినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించిన : దుబ్బాక సి ఐ పాలేపు శ్రీనివాస్

మిగతా 5లో



## యదేచ్ఛగా ఫుట్‌పాత్ ఆక్రమణలు

### - నిరుపయోగంగా పబ్లిక్ టాయిలెట్లు



మిగతా 5లో

## ఉద్యోగుల ఐక్యతతో సమస్యలకు పరిష్కారం సాధ్యం : టీజేఏసీ చైర్మన్ జావీద్ అలీ



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సహకార శాఖ ఉద్యోగుల సంఘం నూతన ప్రతినిధులు టీజేఏసీ చైర్మన్ జావీద్ అలీ ఆధ్వర్యంలో జిల్లా సహకార శాఖ అధికారి శ్రీ కిరణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల జరిగిన సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన అధ్యక్షురాలు నిర్మల రాజకుమారి, కార్యదర్శి శ్రీధర్ తదితర నూతన ప్రతినిధులను జిల్లా అధికారి అభినందించగా, టీజేఏసీ చైర్మన్ జావీద్ అలీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఉద్యోగుల సంక్షేమం, శాఖలో ఎదురవుతున్న సమస్యలు, సదుపాయాల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు సంఘాలు కీలకంగా మారతాయని అధికారులు పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతినిధులు తమ సేవల ద్వారా ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. టీజేఏసీ చైర్మన్ జావీద్ అలీ మాట్లాడుతూ, ఉద్యోగ సంఘాల ఐక్యత వల్లనే సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం, శాఖాధికారులు ఉద్యోగుల సమస్యలపై సానుకూల దృష్టితో పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నూతన ప్రతినిధులకు శాలువాలతో సన్మానం చేయగా, పుష్పగుచ్ఛాలు అందించి వారిని ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్జీవోస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి యాదవ్ రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు షరీఫ్, అనేకమంది ఉద్యోగ సంఘ సభ్యులు, సహకార శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతులకు అందిన రైతు భరోసా

## రైతు ముఖంలో మురిపం : కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం క్రింద నేడు వానాకాలం పంటల సాగు కోసం అర్హత కలిగిన రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమయ్యాయి. ఈ పథకం ద్వారా సమయానికి వచ్చిన పెట్టుబడి సాయంతో రైతుల ముఖాల్లో మురిపం వెల్లివిరిసింది. పంటలు సాగు చేసేందుకు ఎరువులు, విత్తనాలు, కూలీల ఖర్చులు భరించాల్సిన సమయానికి ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయం రైతులకు కొండంత భరోసానివ్వడమే కాకుండా, రైతు జీవితంలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది ,సీనియర్ కాంగ్రెస్ నేత నర్సింహారెడ్డి మాట్లాడుతూ, "రైతు భరోసా పథకం వల్ల వ్యవసాయం నష్టాలలోనుండి లాభాల దిశగా మళ్లుతోంది. ఈ పథకం ప్రతి రైతుకు పెట్టుబడి భారం తగ్గిస్తూ వ్యవసాయాన్ని ఉజ్జ్వలంగా ముందుకు నడిపిస్తుంది. ఇది కచ్చితంగా రైతు ప్రభుత్వం అన్న ముద్రను ర–ంజువు చేస్తోంది" అని వ్యాఖ్యానించారు. రైతులు తమ మొబైల్ లో ఖాతా స్టేట్మెంట్లు చూస్తూ నవ్వులు పూయించిన దృశ్యాలు గ్రామాల్లో కనిపించాయి. తమకు అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తూప్రాన్ లో ఈనెల 20 నుంచి ఉజ్వని మహంకాళి ఉత్సవాలు

### - ఆదివారం బండ్లు బోనాలు - సోమవారం లింగ గావు కుంభగావు భవిష్యవాణి - మంగళవారం ఒగ్గు కథ పూజలు





తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని శ్రీ ఉజ్వని మహంకాళి అమ్మవారి ఆలయంలో జాతర ఉత్సవాల గురించి గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో మహంకాళి ఆలయంలో ఉత్సవాల నిర్వాకులకు సమావేశం ఏర్పాటు చేశారుబుధవారం మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆదివారం బండ్లు బోనాలు, సోమవారం గావు భవిష్యవాణి, మంగళవారం గౌరమ్మ పూజలు నిర్వహిస్తున్నట్లు పురోహితులు ఆత్రేయ శర్మ చదివి గ్రామ పెద్దలకు వినిపించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్, నారాయణ గుప్తా, కుమ్మరి రఘుపతి, మామిడి వెంకటేష్, మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్, ఏర్పుల లక్ష్మణ్, సరగల నరసింహులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,
తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం శ్రీ ఉజ్వేని మహంకాళి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థి కుటుంబానికి ఆధారం ఫర్ యు ఫౌండేషన్ చేయూత

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....... కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థి తండ్రి పంగ సత్తయ్య ఇటీవల ఆకస్మిత మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఆధారం ఫర్ యు" ఫౌండేషన్ సభ్యులు విద్యార్థి కుటుంబానికి నిత్యవసర సరుకులు నోట్ బుక్స్





ఇతరత్రా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో బాధిత విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్,పాఠశాల హెడ్మాస్టర్ బండి అశోక్,సుధారాణి,వెంకటేష్, రేఖ,స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పంజాల ప్రశాంత్ గౌడ్,సిఆర్పి కనకయ్య పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నీ సన్మానించిన పేట మండల బిజెపి నాయకులు

**: సంస్థాగతంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు ను గురువారం హైదరాబాదులో పెద్ద శంకరంపేట మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విఠల్ . నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ లు కలిసి పుష్పగుచ్ఛం శాలువాలతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు నారాయణఖేడ్ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలో సంస్థాగతంగా పార్టీ పరిషత్ కోసం కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని సూచించారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో పేట మండలం బిజెపి నాయకులు బుగుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి.. భూషణం తదితరులు పాల్గొన్నారు.. మెదక్ ఎంపీ రఘు నందన్ రావును పరామర్శించిన పేట మండల బిజెపి నాయకులు.. ఇటీవలే హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావును గురువారం పెద్ద శంకరంపేట మండలం బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విఠల్.. బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ లు పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు బుగుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి. భూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చన



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : ఆషాఢ మాసం పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల కేంద్రంలోని శ్రీపెద్దమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్న వారాహి అమ్మవారు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం సామూహిక కుంకుమార్చన అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కుంకుమార్చనలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు.అనంతరం ప్రసాద వితరణ చేశారు.ఈకార్యక్రమం లో ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సిఐఎస్ఐలను మర్యాదపూర్వకంగా కలిసిన భాజపా నేతలు




కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఇటీవలే బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ), సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)లను బీజేపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల బీజేపీ అధ్యక్షులు మరియు పార్టీ ముఖ్యనాయకులు స్థానిక పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీస్ విభాగానికి తమ పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా భాజపా నేతలు హామీ ఇచ్చారు.సంఘటనలో పాల్గొన్న నాయకులు సీఐ మరియు ఎస్ఐలకు పుష్పగుచ్ఛాలు అందజేశారు. ప్రజలకు సేవ చేయడంలో పోలీసు శాఖ మరింత పారదర్శకంగా, న్యాయంగా వ్యవహరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు, పోలీసులు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. జిల్లా కార్యదర్శి ఆమ్రాధి ఎల్లయ్య. సీనియర్ నాయకులు. మల్లేశం. వేంరెడ్డి .జోగి రెడ్డి .శ్రీనివాస్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి శివకృష్ణ గౌడ్. విష్ణు శ్రీనివాస్. మల్లేశం. శ్రీను .హరికృష్ణ. మహేష్. వీరేశం. మల్లారెడ్డి .భాను. అనిల్. మహిపాల్. మల్లేశం. అభినయ్ .సురేష్ .నరేష్ . సురేష్. సూర్యా. లక్ష్మణ్. భూపాల్ గౌడ్. భాజపా మండల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవీలో వంట మనిషి పోస్టుకు ధరఖాస్తు చేసుకోవాలి - ప్రిన్సిపల్ విజయ



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : పెద్దశంకరంపేటలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వంట మనిషి పోస్టుకు ధరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపల్ విజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి, అర్హులైన వారు ఈనెలు 8వ తేదిలోపు పేటలోని కేజీబీవీలో ధరఖాస్తు 'చేసుకోవాలన్నారు.

# జాతీయ జెండాకు అవమానం

## చిరిగిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ లోని కుడికుంట బతుకమ్మ ఘాట్ వద్ద మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన జాతీయ జెండా నిరాధారణకు గురవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనునిత్యం రెపరెపలాడే త్రివర్ణ పతాక జెండా చిరిగినా కూడా పట్టించుకునే వారే లేరని మండిపడుతున్నారు.ఇది జాతీయ జెండాకు అవమానమని అధికార యంత్రాంగం అటువైపుగా కన్నెత్తి చూడకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా అధికారులు జాతీయ జెండాను గౌరవిస్తూ నూతన జెండాను



అమర్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. బతుకమ్మ ఘాట్ వద్ద చోరీకి గురవుతున్న స్టీల్ రెలింగ్ బతుకమ్మ ఘాట్ వద్ద స్టీల్ చువ్వలు, స్టీల్ చోరీకి గురవుతుందని వీటి పైన కూడా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిస్తున్నారు. అందిన కాడికే ఆగంతకులు చోరీలకు పాల్పడుతున్నారని దీనిని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ప్రతి వస్తువును కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కారకులైన వారిని గుర్తించి తగు విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం

## – రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

### : బీసీ యువజన సంఘం యువ నాయకులు సిరిగిరి కృష్ణమూర్తి



హైదరాబాద్: రాష్ట్ర బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి పేర్కొనడం మేరకు... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు కనీసం 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. బీసీల జనాభాకు అనుగుణంగా హక్కుల కల్పన అనేది రాజ్యాంగబద్ధమైన అంశమని ఆయన స్పష్టం చేశారు.

ప్రస్తుత స్థితిలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం లేకుండా ఎన్నికలు జరగడం అన్యాయమని అభిప్రాయపడిన కృష్ణమూర్తి, బీసీలకు న్యాయమైన వాటా కల్పించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గతంలో బీసీలకు న్యాయం జరగకపోవడాన్ని దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందుగానే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు.

ఇకపై బీసీలను అగౌరవపరిచే విధంగా ఎన్నికలు జరిగితే దానికి తీవ్ర పరిణామాలు ఉంటాయని, రాజకీయపార్టీలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. బీసీ వర్గాల అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం పోరాటం కొనసాగుతుందని బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

## : ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకు రాజ్ నారాయణ




రామాయంపేట మేజర్ న్యూస్: రైతులు స్వల్పకాలిక పంటలైనటువంటి వరి మొక్కజొన్న ప్రత్తి పంటల కంటే దీర్ఘకాలికంగా ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆయిల్ పాం సాగును ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో రైతులకు ఆయిల్ పామ్ సాగు విధానంపై అవగాహన కల్పించడంతోపాటుగా ఈ పంట వల్ల రైతులకు కలిగే దీర్ఘకాలిక లాభాలు గూర్చి రైతుల కు వివరించి ఈ పంట సాగు కోసం దరఖాస్తులను ఈరోజు సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో రామయంపేట నందు స్వీకరించడం జరిగింది రైతులు స్వల్పకాలిక పంటల పండించడం ద్వారా ఎక్కువ పెట్టుబడి తక్కువ ఆదాయం , మరియు వన్యప్రాణులైనటువంటి కోతులు నెమళ్లు అడవి పందులు వంటి భారీన పడి నష్టపోయే అవకాశం ఉన్న నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో పామాయిల్ కి అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో మరియు పండించిన ఆయిల్ పంప్ గెలలను నేరుగా అగ్రిమెంట్ విధానం ద్వారా కంపెనీల ద్వారా కొనుగోలు చేసే విధంగా చట్టంలో రూపొందించి పండించిన పంటకు తప్పనిసరిగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంతోపాటుగా పంట వేయడానికి కావలసిన బిందు సేద్య పరికరాలపై ఎస్సీ ఎస్టీ రైతులకు 100% మరియు బీసీ రైతులకు 90 శాతం గత రైతులకు 80 శాతం సబ్సిడీ అందిస్తూ ఆయిల్ మొక్కలపై కూడా అధిక శాతం సబ్సిడీని అందిస్తూ ప్రారంభ దశలో పంటల సాగులో అవగాహనతో పాటుగా అనేక ఇతర సబ్సిడీలు అందజేస్తూ రైతులకు ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని ఈ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఉద్యాన మరియు ఆయిల్ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఈ పంట సాగులో సాంకేతిక సలహాలను ఈ అధికారుల దగ్గర పొందవచ్చని మరిన్ని వివరాలకు వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి కృష్ణ సందీప్ ప్రవీణ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు

# కమలాపూర్లో వ్యక్తి దారుణహత్య

### – సంఘటన స్థలాన్ని పరిశీలించిన మెదక్ డీఎస్పీ

### – క్లూస్ టీం, జాగిలాలతో విచారణ



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కమలాపూర్లో వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామానికి చెందిన తోట సుధాకర్(43) ప్రతి రోజు మాదిరిగాననే తన ఇంటి ఆవరణలో నిద్రించాడు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పదునైన ఆయుధాలతో తలమీద దాడి చేయడంతో సుధాకర్ అక్కడికక్కడే మృతి చెం దాడన్నారు. కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీసులకు గురువారం ఉదయం సమాచారం అందించడంతో. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ అల్లాదుర్గం సీఐ రేణుకరెడ్డి, పేట, అల్లాదుర్గం ఎస్ఐలు ప్రవీణిరెడ్డి శంకర్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. క్లూస్టం, జాగిలాలతో సైతం పోలీసులు విచారణ చేపట్టారు. మృతుల సుధాకర్ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడున్నారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు తల్లి తోట మాణెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కొనసాగుతున్న పారిశుద్ధ పనులు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో గురువారం పారిశుద్ధ పనులు కొనసాగుతున్నాయని గ్రామ కార్యదర్శి నర్సింలు అన్నారు. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు చేపట్టామని గ్రామంలో గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇండ్లలో నీటి తొట్టిలను శుభ్రం చేసుకోవాలని తొట్టిలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే రోగాలు దరి చేరవన్నారు.

# నిజాంపేటలో కొలువుదీరిన పీర్లు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో మొహరం పండుగ సందర్భంగా గురువారం రోజున పీర్లు కొలువుదీరాయని అబ్దుల్ పాషా, అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహరం పండుగ సందర్భంగా ఏడవరోజు పీర్లను నిలుపుకున్నామన్నారు. మొహరం పండుగ వేడుకలను ఆదివారం గ్రామంలో కులాలకు అతీతంగా పండుగ వేడుకలను ఘనంగా జరుపుకుంటామన్నారు ఈ వేడుకలకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గణిత టీచర్ గా మారిన కలెక్టర్

**● విద్యార్థుల నమోదు శాతం పెరగాలి**
**● తరగతి గదిలలో విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాల పరిశీలన**
**● విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్**



ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యత, ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు.

9వ తరగతి విద్యార్థులతో గణిత టీచర్ గా మారి గణిత పాఠాలు బోధించారు. దాదాపు 30 నిమిషాల పాటు గణితం ను ఎలా నేర్చుకోవాలి? ఎలా ఒడిసి పట్టాలి అని మెలకువలు నేర్పిస్తూ గణితం లో ఉన్న సిద్ధాంతాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధిస్తూనే సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను చెప్పలేని సమాధానాలను స్వయంగా విద్యార్థులకు బోధించారు.విద్యార్థులలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రేరణను కలిగించారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని, వారు కృషి చేయడానికి, ఉత్తమ

విద్యార్థులను నమోదు శాతం పెంచాలని విద్యార్థుల భవిష్యత్ ప్రగతికి మార్గదర్శనం చేయడం వంటి పనులు ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన బాధ్యతలలో భాగమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.
గురువారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి వసతులు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం
కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యత, ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు.

9వ తరగతి విద్యార్థులతో గణిత టీచర్ గా మారి గణిత పాఠాలు బోధించారు. దాదాపు 30 నిమిషాల పాటు గణితం ను ఎలా నేర్చుకోవాలి? ఎలా ఒడిసి పట్టాలి అని మెలకువలు నేర్పిస్తూ గణితం లో ఉన్న సిద్ధాంతాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధిస్తూనే సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను చెప్పలేని సమాధానాలను స్వయంగా విద్యార్థులకు బోధించారు.విద్యార్థులలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రేరణను కలిగించారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని, వారు కృషి చేయడానికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు
విద్యార్థుల సంక్షేమ కోసం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ యూనిఫామ్, టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ అందిస్తున్నామన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని విద్యార్థులు సంతృప్తితో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ పాఠశాల సందర్శన సందర్భంగా ప్రధానోపాధ్యాయులను పిలిపించి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులు, గత సంవత్సరం తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులను నమోదు శాతం పెంచాలని విద్యార్థుల భవిష్యత్ ప్రగతికి మార్గదర్శనం చేయడం వంటి పనులు ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన బాధ్యతలలో భాగమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు
గురువారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి వసతులు విద్యార్థులకు అందుతున్న విద్యా





ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు
విద్యార్థుల సంక్షేమ కోసం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ యూనిఫామ్, టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ అందిస్తున్నామన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని
విద్యార్థులు సంతృప్తితో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.
కలెక్టర్ పాఠశాల సందర్శన సందర్భంగా ప్రధానోపాధ్యాయులను పిలిపించి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులు, గత సంవత్సరం తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంఈఓ వెంకటేశం తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షాకిర్ అలీ ప్రధానోపాధ్యాయులు విటల్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, నార్కోటిక్ డ్రగ్స్ పై శ్రీకృష్ణ ఫార్మా స్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ విభాగం 4 పరిశ్రమ సిబ్బందికి అవగాహన

## - పాల్గొన్న ఎస్ ఐ లు దశరథ్, కిష్టారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ఉక్కు పాదం తప్పదని బొల్లారం ఎస్ ఐ లు దశరథ్, కిష్టా రెడ్డి అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు... బొల్లారం పారిశ్రామిక వాడలోని శ్రీకృష్ణ పరిశ్రమలో ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్, నార్కోటిక్ డ్రగ్స్ పై పరిశ్రమ సిబ్బందికి అవగాహన కల్పించారు. అవాంచిత మెసేజ్లకు స్పందించవద్దని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులతో పిన్ నెంబర్లు షేర్ చేయవద్దన్నారు. డ్రగ్స్ నిషేధానికి సంపూర్ణంగా సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ ఐ



దశరథ్, కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది, పరిశ్రమ జీయం సుధీర్, హెచ్ఆర్ మరయ్య, పరిశ్రమ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక బస్ డిపోకు బస్సులు కావాలె..

**టి జి అర్ టి సిమేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ కు విజ్ఞప్తి చేసిన : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..**



దుబ్బాక మేజర్ న్యూస్: చాలీ చాలని బస్సులతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని దుబ్బాక బస్ డిపో కు అదనంగా బస్సులు అందించి అభివృద్ధి కి తొడ్పాటు అందించాలని టి జి ఎస్ అర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ వి సి సజ్జనార్ కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లోని ఆర్టీసీ భవన్ లో టి జి ఎస్ అర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ వి సి సజ్జనార్ ఐ పి ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి దుబ్బాక డిపో కు 10 బస్సులతో పాటు పలు అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలం బ్రహ్మంగారి తండాలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యింది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసే కార్యక్రమం గురువారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శాంతి ప్రియ, మాజీ సర్పంచ్ నరసింహులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో నిరుపేదలకు ఆధారంగా ఉండే ఇళ్లు కలగజేయడమే ముఖ్య లక్ష్యమని వారు తెలిపారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందని, అధికారులు సమన్వయంతో పని చేస్తారని హామీ ఇచ్చారు.

# 20న ముదిరాజ్ సంఘం బోనాల వేడుకలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలు ఈ నెల 20న వైభవంగా నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. సంగారెడ్డిలోని సంఘ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. గత పదేళ్లుగా బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నామని, ఈసారి కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కులస్తులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జనార్దన్ పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్టు రిమాండ్

✦ 100 గ్రాముల మాదక ద్రవ్యం స్వాధీనం
✦ అక్రమంగా సేవించినా అమ్మినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించిన : దుబ్బాక సి ఐ పాలేపు శ్రీనివాస్



దుబ్బాక మేజర్ న్యూస్: అక్రమంగా గంజాయిని విక్రమిస్తూ సేవించినా నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు దుబ్బాక సి ఐ పాలేపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిందితులనుండి 100 గ్రాముల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకునామన్నారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. జైపూర్ జిల్లా ఒరిస్సా రాష్టానికి చెందిన మహమ్మద్ హజారోదీన్( 26) ప్రస్తుతం దుబ్బాక లో నివాసం ఉంటున్నాడు. దుబ్బాక కు చెందిన పోతరాజు సింహాద్రి పలాటి దినేష్ సిద్ధిపేట రూరల్ కు చెందిన మాడుగుల నరహరి ఈ నలుగురు నిందితులు దుబ్బాక బాలాజీ ఆలయం వెనక ఉన్న వెంచర్ లో గంజాయి విక్రయిస్తు తాగుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు స్థానిక దుబ్బాక ఎస్ ఐ గంగరాజు పోలీస్ సిబందితో వెళ్ళి రైడ్ చేయగా ఈ నలుగురు నిందితులు గంజాయి పడేస్తూ పారిపోయే ప్రయత్నం చేయగా వారిని వెంబడించి పట్టుకొని విచారించగా ఒరిస్సా లో గుర్తు తెలియని వ్యక్తి ద్వార గంజాయి కొనుగోలు చేసుకొని వచ్చామని తెలిపారు. వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయి ప్యాకెట్లను నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని ఎస్ ఐ గంగరాజు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దుబ్బాక సి ఐ పాలేపు శ్రీనివాస్ మాట్లాడుతూ దుబ్బాక సర్కిల్ పరిధిలో హెూటళ్లలో కల్లు డిపోల వద్ద ఇతర ప్రాంతాల్లో ఎవ్వరైనా గంజాయి విక్రయిస్తున్న గాని వారి వద్ద గంజాయి ఉన్నట్లు గాని సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డయల్ 100 సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం ఇవ్వాలని సూచించారు. తల్లి దండ్రులు వారి పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు ఏం చేస్తున్నారు. పిల్లలపై కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో ఇతర ప్రదేశాలలో నైనా గంజాయి కలిగి ఉన్న విక్రయించిన వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలీస్ సిబంది రాంజీ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా ఫుట్‌పాత్ ఆక్రమణలు
## – నిరుపయోగంగా పబ్లిక్ టాయిలెట్లు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లు సంగారెడ్డిలో నిరుపయోగంగా మారిపోతున్నాయి. ఫుట్‌పాత్‌లపై నిర్మించిన ఈ టాయిలెట్లు నిర్వహణ లేక, అశుభ్రత కారణంగా ప్రజలు వాటిని వాడటానికి ఆసక్తి చూపడం లేదు. ఇదే సమయంలో, పాదచారుల నడకకు ఉద్దేశించిన ఫుట్‌పాత్‌లు అనధికార వ్యాపారాల వలన ఆక్రమితమవుతున్నాయి. ఫుట్‌పాత్‌పై బండి వ్యాపారులు, చిన్నచిన్న దుకాణాల అధికారం పాదచారులను రోడ్డుపైనే నడవాల్సిన పరిస్థితికి గురిచేస్తున్నాయి. దీనివల్ల ప్రమాదాల సంభావన కూడా పెరిగిపోతున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో మున్సిపల్ కమిషనర్‌కు పలు మార్లు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు ప్రభుత్వాన్ని, మున్సిపల్ పాలకులను తక్షణమే స్పందించి ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు, పబ్లిక్ టాయిలెట్ల మెరుగైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పాదచారుల సౌకర్యం కోసం కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటా

✦ ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తా ✦ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
✦ చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో వినతి



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని,ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తానని

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సభలో హామీ ఇచ్చారు. గురువారం చేర్యాల పట్టణంలోని కళ్యాణి గార్డెన్ లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన చామలకు చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంపై చేర్యాల జేఏసీ ప్రతినిధులు కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ.. చేర్యాల ప్రజల చిరకాల ఆకాంక్ష చేర్యాల రెవెన్యూ డివిజన్, ఎట్టి పరిస్థితులలో డివిజన్ అంశాన్ని తప్పకుండా పరిష్కరింపజేస్తా అని, ఈ విషయం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఎవరు ఇబ్బందులు పడొద్దని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని త్వరలోనే ఈ ప్రాంత ప్రజలు శుభవార్త వింటారని అన్నారు. ఎంపీకి చేర్యాల జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, పుర్మ ఆగంరెడ్డి, అందె అశోక్, అందే బీరయ్య, బుట్టి సత్యనారాయణ, సనవాల ప్రసాద్,అందె నాని బాబు, రామడుగు బాలరాజు, జంగిలి యాదగిరి, సుందరగిరి భాస్కర్, పోలోజు వెంకటాద్రి, కరెడ్ల రఘుపతి రెడ్డి, ఈరి భూమయ్య,కుడిక్యాల బాల్ మోహన్, కత్తుల భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హైమస్ట్ లైట్లను ప్రారంభించిన
## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి , మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



తూప్రాన్ : మేజర్ న్యూస్ : తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలోని 16వ వార్డ్ మరియు 11 వ వార్డు యందు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయించడం జరిగింది. తదనంతరం 13వ వార్డ్ యందు కొత్తగా ఏర్పాటు చేసిన ఐమాస్ లైట్లను తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర రవీందర్ గుప్తా, కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా,బాణాపురం రాజు, జిన్న భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మామిండ్ల కృష్ణ, బజారు విశ్వరాజ్, రాముని గారి నాగరాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఘోర రోడ్డు ప్రమాదంలో ఎస్సై మృతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా చేర్యాల గేటు వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై రాజేశ్వర్ దుర్మరణం పాలయ్యారు. బల్కంపేట్ ప్రాంతంలో బందోబస్తు విధులు ముగించుకొని స్వగ్రామమైన సంగారెడ్డికి తిరుగు ప్రయాణమవుతున్న సమయంలో, ఆయన ప్రయాణిస్తున్న కారు ముందుండిన లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజేశ్వర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.రాజేశ్వర్ స్వస్థలం సంగారెడ్డిగా తెలిసింది. ఆయన అకాల మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. పోలీస్ శాఖలోనూ తీవ్ర విషాదం నెలకొంది.

విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆయిల్ బాల్స్ తో దోమల నివారణ



మద్దూరు/మేజర్ న్యూస్ : ఆయిల్ బాల్స్ తో దోమలను నివారించవచ్చని పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ గౌడ్ గురువారం వర్షపు నీరు నిలిచిన గుంతలలో ఆయిల్ బాల్స్ వేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగునీరు ఎక్కువగా ఉన్నచోట దోమలు వృద్ధి చెందుతాయి అన్నారు. దోమలు పెరగడం వలన ప్రజలు అనారోగ్యాలకు గురిచేస్తాయన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉంటాయని ప్రజలు దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ బాగిర్ది వేణు, ఎలక్ట్రిషన్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది వేల్పుల నాగేష్ మల్లిగారి ఎల్లవ్వ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూ ల పంపిణీ




మద్దూరు/మేజర్ న్యూస్ : మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న 60 మంది విద్యార్థులకు కీ"శే"రామిని చంద్రయ్య జ్ఞాపకార్థంగా తన కుమారుడు రామిని వీరేశం రెండు జతల షూ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామానికి చెందిన వంటేరు సిద్ధారెడ్డి కి పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మీనాంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు సురేష్, కొలుపుల రాములు, గ్రామస్తులు గందే మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన..

## దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి..

## పేద ప్రజల సొంతింటి కళ సాకారమైయే వేళ ప్రజా సంక్షేమం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం...

దుబ్బాక/అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిట్టాపూర్ చౌదర్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు





మేలు చేకూర్చే ప్రభుత్వంమని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని.అన్నారు, ఇట్టి కార్యక్రమంలో అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఒక గొప్ప వరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్ కళ్యాణ్



వట్టిపల్లి,సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఒక గొప్ప వరం లాంటిదని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్ కళ్యాణ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఈ పథకం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఎంతగానో సహాయ పడుతుందని తెలిపారు అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు అన్ని రకాల చర్యలు..

## : దుబ్బాక పురపాలిక కమిషనర్ కె రమేష్ కుమార్



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక పురపాలికల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపడుతున్నట్లు వ్యాధుల కాలం కావడంతో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు దుబ్బాక పురపాలిక కమిషనర్ కే.రమేష్ కుమార్ తెలిపారు. పురపాలికలో 100 రోజులు - 50 కార్యక్రమాల నిర్వహణలో భాగంగా గురువారం లచ్చపేట పదవ వార్డులో నీరు నిల్వ ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మురుగు కాలువల్లో దోమలు వాటి లార్వాల నియంత్రణకు పారిశుధ్య సిబ్బందితో చేపట్టిన ఆయిల్ బాల్స్ వేసే కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు అందించి పిచ్చి మొక్కలు వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దోమల నివారణకు ప్రతి వార్డులో రాత్రివేళ ఫాగింగ్ చర్యలు నిర్వహిస్తున్నామన్నారు. మురుగు కాలువలు లేని చోట కాలువల నిర్మాణం కోసం పై అధికారులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. పట్టణంలో సంచరిస్తున్న వీధి కుక్కలను ఎనిమల్ బర్త్ కేంద్రానికి తరలించి కుటుంబం నియంత్రణ చర్యలు చేపడతామన్నారు. అంగడి బజార్ లోని ప్రధాన రహదారిపై మురుగు కాలువ లేక చిన్నపాటి వర్షానికి నీరు నిలుస్తున్న సందర్భంలో ఒకటి రెండు రోజుల్లో నీరు బయటకు వెళ్లే విధంగా కాల్వ నిర్మిస్తామన్నారు. ఆయన వెంట ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ దిలీప్ వర్క్ ఇన్స్పెక్టర్ బుస ప్రవీణ్ శానిటేషన్ జవాన్ అనిల్ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సమ్మేళన బహిరంగ సభను విజయవంతం చేయాలి

## : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నేడు హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం నర్సాపూర్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియం లో నేడు జరగనున్న గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క ఏఐసిసి నాయకులు పాల్గొంటారని తెలిపారు. జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు బ్లాక్ గ్రామ పట్టణ అధ్యక్షులు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, మహిళా ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై ఈ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# 'లైన్స్' సేవలు విస్తరిస్తాం : డిస్ట్రిక్ట్ గవర్నర్ జీఆర్. సూర్యరాజ్

## జోగిపేట లయన్స్‌క్లబ్ 50వ వార్షికోత్సవ కార్యక్రమం






అందోల్ మేజర్ న్యూస్: నిస్వార్థంగా సేవలను అందించడమే లయన్స్‌క్లబ్ ఉద్దేశమని లయన్స్‌క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జీఆర్. సూర్యరాజ్ అన్నారు. అందోలులోని లక్ష్మినర్సింహ గార్డెన్‌లో జరిగిన జోగిపేట లయన్స్‌క్లబ్ 50వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు అల్లె శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. ఆయన ప్రసంగిస్తూ 1917వ సంవత్సరంలో ఏర్పడిన లయన్స్ క్లబ్ నేటికి వందల సంఖ్యలో క్లబ్‌లను ఏర్పాటు చేసుకొని లక్షలాది మందికి సేవలను అందిస్తుందన్నారు. సేవకు చిహ్నం లయన్స్‌క్లబ్‌యని అన్నారు. జోగిపేట క్లబ్‌కు చరిత్ర ఉందన్నారు. 50 ఏళ్ళుగా క్లబ్‌ను కొనసాగించడం మూమూలు విషయం కాదని, డాక్టర్ రవీందర్‌గౌడ్ నేతృత్వంలో క్లబ్ ముందుకు సాగుతుందన్నారు. ఈ క్లబ్‌నుంచి గవర్నర్‌గా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. తాను కూడా తాను 1200 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నానని, లయన్స్‌క్లబ్‌లో చేరడం వల్లనే తనకు సేవ చేసే అలావాటు అయిందని, ఎవరైనా ఏది అడిగినా కాదనకుండా ఇప్పటికి అన్ని రకాలుగా సహకరిస్తున్నానన్నారు. మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్‌లో ఎక్కువగా కంటికి సంబంధించిన శిబిరాలతోనే ముడిపడి ఉందని, లేనట్లయితే ఎంతో మందికి అంధులయ్యే అవకాశం ఉండేదన్నారు. తనకు కూడా వేలాది మందికి కంటి చూపు ప్రసాదించే అవకాశం లయన్స్‌క్లబ్ ద్వారానే లభించిందన్నారు. విపత్కర పరిస్థితుల్లో ఆపదలు వచ్చినప్పుడు ప్రభుత్వాల కంటే ముందుగానే లయన్స్‌క్లబ్ స్పందించి కోట్లాది రూపాయలు వెచ్చించిన సందర్భాలున్నాయన్నరు. జోగిపేట క్లబ్‌ను డాక్టర్ డీఎన్ రెడ్డి స్థాపించారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని తాము ముందుకు తీసుకుపోతున్నామన్నారు. నూతన కార్యవర్గం కూడా మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

కొత్త పాలకవర్గ ప్రమాణ స్వీకారం

జోగిపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా రవిశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులుగా జిఆర్.మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ జాన్‌పాల్, కార్యదర్శిగా జీ.సంతోష్‌కుమార్, సహయ కార్యదర్శిగా ఎస్.మాణిక్‌రెడ్డి, కోశాధికారిగా ఎం.మల్లేశం, డైరెక్టర్‌లుగా ఎస్.నారాయణరెడ్డి, డాక్టర్ జి.జగదీశ్వర్, ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎం.విజయ్‌కుమార్, డాక్టర్ దయానంద్, ఎస్.హరినారాయణ వర్మ, యశ్వంత్‌రెడ్డి, పీఆర్‌ఓ, మార్కెటింగ్ ఎం.పద్మనాభరెడ్డి, మెంబర్‌షిప్ చైర్మన్ ఎ.రాంబాబు, సర్వీస్ చైర్మన్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, క్లబ్ అడ్వయిజర్లు డాక్టర్ అనంతరెడ్డి, యూత్ చైర్మన్ పి.శివశేఖర్, డయాబెటిక్ చైర్మన్ టి.రామకృష్ణ, విజన్ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, హంగర్ చైర్మన్ విఠల్‌రావు తాండ్లేలతో పీడీజీ జీఆర్ సూర్యరాజ్ ప్రమాణస్వీకారం చేయించారు.

కొత్త సభ్యుల ప్రమాణం జోగిపేట క్లబ్ నూతన సభ్యులుగా డాక్టర్ వీరన్న, కొత్త శ్రీనివాస్, జి.మల్లయ్య, మధుసూదన్‌రెడ్డిలచే మాజీ లయన్స్‌క్లబ్ గవర్నర్ జనార్దన్‌రెడ్డి ప్రమాణం చేయించారు. కొత్త సభ్యులుగా చేరిన వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీఎల్‌టీ కోఆర్డినేటర్ పద్మావతి, డైరెక్టరీ, డీఎస్ఐటీ ఆసుపల్లి శ్రీధర్, రీజియన్ చైర్మన్ అనితారెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ ఎ.రాంబాబు, జోన్ చైర్మన్ బుచ్చేశ్ యాదవ్, ప్రోగ్రాం చైర్మన్ నారాయణరెడ్డి, కో చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, మాస్టర్ ఆఫ్ సెర్మనీ ఎస్.క్రిష్ణారెడ్డి, ఎస్.జగన్మోహన్‌రెడ్డిలతో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఖర్గే సభను విజయవంతం చేయాలి

## ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తరలి రావాలి

### : దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో నేడు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఖర్గే సభకు దుబ్బాక పట్టణ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా తరలిరావాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చిలివేరి రాంరెడ్డి ఈరోజు దుబ్బాక సి ఎస్ అర్ కార్యాలయంలో కార్యకర్తలల సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా చిలివేరి రాంరెడ్డి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటలకు సభ ప్రారంభం అవుతుందని దుబ్బాక పట్టణ వివిధ మండలల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు వివరించాలని సమయం తక్కువగా ఉన్నందున స్వచ్ఛందంగా ప్రజలు తరలి వచ్చేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణ అధ్యక్షులు కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ నాయకురలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 15న తూర్పుగౌని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు
## బోనాల ఉత్సవాలకు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు రూ.లక్ష విరాళం

అందోల్ మేజర్ న్యూస్: జోగిపేట తూర్పు గౌని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదిన ఉజ్జయిని మహాంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్ణయించారు. గురువారం సంఘ భవనంలో జరిగిన సమావేశంలో తీర్మాణించారు. ఈ ఉత్సవాల నిర్వాహణకు పట్టణ 17వ వార్డు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. నిర్వాహణ బాద్యతలను రిటైర్డ్ ఉద్యోగి సంఘ నాయకులు తిమ్మిగారి పాండుకు అప్పగించారు. లక్ష రూపాయల విరాళాన్ని అందజేసిన చిట్టిబాబుకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ కుల బంధువులు ఇంటికి ఒక బోనం తీయాలని నిర్ణయించారు. మహాంకాళి అమ్మవారి ఊరేగింపు తూర్పు గౌనీ ముదిరాజ్ సంఘం నుండి పోచమ్మ గుడి వరకు జరుపబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జుట్టు విఠల్ ముదిరాజ్ సంఘ నాయకులు కొత్త శ్రీను ,కాళయ్య, నర్సింగ్ సాయిబాబా , జంగిలి వెంకటేశం , అంతం దానయ్య , అంతం



శ్రీను , అరిగే వెంకటేశం ,అరిగే శ్రీరాములు దర్మేందర్, అయ్యప్ప సునీల్ , గట్టుకింది ఆంజనేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణానంద సరస్వతి స్వామి ఆశ్రమ 2 వ వార్షికోత్సవం

### – వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు – ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శ్రీ మాధవ నంద స్వామి

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామంలో కృష్ణానంద సరస్వతి స్వామి ఆశ్రమ రెండో వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవనంద స్వామి హాజరై భక్తులకు ఉపదేశం చేశారు ఈ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ వీర హనుమాన్ ఆలయంలో రుద్రాభిషేకం తోపాటు పాలాభిషేకం నిర్వహించి వేద పండితులు గౌడిచెర్ల హరి ప్రసాద్ శర్మ బృందం ఆధ్వర్యంలో మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మాదానంద స్వామి మాట్లాడుతూ మనశ్శాంతి కోసం భక్తి భావంతో ప్రతి ఒక్కరూ మెలగాలని దైవదర్శనాలు చేసుకొని మనసును ప్రశాంతతగా కలిగి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జక్కుల కిషన్ బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్



గౌడ్ నాయకులు రమణారావు జగదీష్ భక్తులు కే బిక్షపతి చారి హనుమంత్ రెడ్డి పెంటయ్య మురళి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నేడే హైదరాబాద్ లో జరిగే గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం
## విజయవంతం చేద్దాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ హైదరాబాద్ లో జరిగే కాంగ్రెస్ రాష్ట్ర సభ ఎల్బి స్టేడియంలో ఈనెల 4న తేదీన శుక్రవారం నాడు నిర్వహించనున్న రాష్ట్ర కాంగ్రెస్ సభకు రాయికోడ్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మరియు రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు కోరారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు మల్లికార్జున ఖర్గే గారి సందేశాన్ని విని ప్రజలకు చేరవేయాలి తెలిపారు ఈసందర్భంగా వారు గురువారం నాడు మాట్లాడుతూ మండల నాయకులతో గ్రామస్థాయి పార్టీ అధ్యక్షులతో మమేకం కావాలనే ఉద్దేశంతో పార్టీ సభ నిర్వహించినట్లు తెలిపారు కావున గ్రామ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ యొక్క సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,



తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి దామోదర్ రాజనర్సింహ తదితర ముఖ్య నేతలు అధినేతలు హాజరు కావడం జరుగుతుందని తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల పార్టీ ప్రతిష్టిత నాయకత్వం బాధ్యతల నిర్వహణ తదితర అంశాలపై ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పార్టీ నేతలకు దిశ నిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు అందుకని ఈ సభ విజయవంతానికి అంతా సమిష్టిగా కృషి చేయాలి

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ : మాజీ ఎంపిటిసి జయశ్రీ శ్రీనివాస్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నంది కంది మాజీ ఎంపీటీసీ జయశ్రీ శ్రీనివాస్ సొంత ఖర్చులతో పాఠశాలల్లోని వంద మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ జయశ్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు బ్యాగులు పంపించడంలో తమకు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేయడం ద్వారా తమ మనసుకు ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు ప్రజల సంక్షేమమే తన ధ్యేయం

### : కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం పాతకేరి 12వ వార్డు ప్రజలు ఎన్నో రోజులుగా కలలు కంటూ ఎదురు చూస్తున్నటువంటి బోరు బావిని ప్రజల కోరిక మేరకు మున్సిపల్ జనరల్ ఫండ్ నిధుల సహకారంతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు చొరవతో 12వ వార్డు ప్రజలకు బోరు బావిని వేయించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ సంతోషాన్ని వక్త పరుస్తూ పులిమామిడి రాజుకు తమ వార్డు ప్రజలందరి తరపున కృతజ్ఞతలను తెలియపరిచారు. పి.ఎం.ఆర్ యువసేన నాయకులు తాలెల్మ రాము, రాగం అనిల్, సోమ శంకర్, షేర్ అలీ, వార్డు ప్రజలందరు కలిసి బోరు మోటర్ కు పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, కొబ్బరి కాయలు కొట్టి



తదనంతరం బోర్ మోటార్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు జయమ్మ, రాణి, స్వరూప, సరోజ, ఎండీ ఆజామ్, గాలెమ్మ సురేష్, వేణు, శివ తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీల అభివృద్ధికి నిధులు విడుదల

### – సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు రూ.3.34 కోట్లు మంజూరు



సంగారెడ్డిమేజర్ న్యూస్ : జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులను విడుదల చేసింది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించి మొత్తం రూ.3.34 కోట్ల నిధులను కేటాయించిందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవిందరామ్ తెలిపారు.

ఈ నిధులు కళాశాలల్లో అవసరమైన పలు పనులకు వినియోగించుకోనుండగా, ముఖ్యంగా భవనాల మరమ్మతులు, తాగునీటి సరఫరా, విద్యుత్ పనులు, సివిల్ టాయిలెట్ల నిర్మాణానికి ఉపయోగించవచ్చని ఆయన వివరించారు. ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థులకు మరింత అనుకూలమైన వాతావరణం లభించనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. మౌలిక వసతుల మెరుగుదలతో విద్యారంగం మరింత బలోపేతం అవుతుందని, ఇది ఉపాధ్యాయులు, విద్యార్థులపై సానుకూల ప్రభావం చూపుతుందని గోవిందరామ్ అన్నారు.

## ఆదుకున్న ప్రమాద భీమా

### ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత



సిద్దిపేట:మేజర్ న్యూస్: ఈ మధ్యకాలంలో కరీంనగర్ కాళేశ్వరంలో జరిగిన పుష్కరాల్లో పవిత్ర స్నానం ఆచరించుటకు సిద్దిపేట నుండి బయలు దేరిన చిన్నకోడూరు మండలం,గోనెపల్లి వాస్తవ్యులు జంగిటి జనార్ధన్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం జిల్లా ప్రజలను తీవ్రంగా కలచివేసింది.గురువారం కెన్ఫిమ్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిద్దిపేట జిల్లా బ్రాంచ్ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ మహేష్ జంగిటి జనార్ధన్ భార్యకు ఇన్సూరెన్స్ డబ్బులు 9,64,787 రూపాయల చెక్కును అందజేశారు.ఈ సంధర్భంగా మేనేజర్ మహేష్,బ్రాంచ్ లోన్ అడ్వైజర్ ముత్యాల ప్రభుదాస్ లు మాట్లాడుతూ.... జనార్ధన్ ప్రమాదం జరగడానికి ఆరు నెలల క్రితమే తన ఇంటిపై హోమ్ లోన్ తీసుకున్నారని ఆ సమయంలో లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ కూడా చేయించాడని ఇప్పుడు ఆ పాలసీ డబ్బులే తన కుటుంబానికి ఆసరాగా నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సునీత్,కార్తిక్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఫస్ట్ అడిషనల్ కోర్టు ఏవో గా ఆసిఫ్ ఎక్బల్



సిద్దిపేట:మేజర్ న్యూస్: ఆసిఫ్ ఎక్బల్ జ్యూడిషియల్ డిపార్ట్మెంట్ లో 1985లో మెదక్ జిల్లాలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి 2013లో సీనియర్ అసిస్టెంట్ గా,2016లో సూపరింటెండెంట్ గా, 2020లో సీనియర్ సూపరింటెండెంట్ గా బాధ్యతలు చెప్పటి అంచె లంచెలుగా ఎదిగి సిద్దిపేట జిల్లా ఏర్పడిన తర్వాత సిద్దిపేట జిల్లా ఫస్ట్ అడిషనల్ కోర్టు ఏవో గా బాధ్యతలు స్వీకరించి జిల్లా జ్యూడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతున్న ఆసిఫ్ ఎక్బల్ ను పలువురు కోర్ట్ సిబ్బంది,న్యాయవాదులు అభినందించారు.

# సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**- చనిపోయిన కార్మిక కుటుంబాలకు తక్షణమే కోటి రూపాయలు ఇవ్వాలి - నిర్లక్ష్యం వహించిన సిగాచి పరిశ్రమ యజమాన్య ను కఠినంగా శిక్షించాలి**

**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న సిగాచి పరిశ్రమ యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం వలన నలభై రెండు మంది కార్మికులు చనిపోయారని, చనిపోయిన కార్మిక కుటుంబాలకు తక్షణమే కోటి రూపాయలు ఇవ్వాలని ఇంతటి ప్రమాదానికి కారణమైన కంపెనీ యజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ పాషా మైలారం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న సిగాచి కంపెనీ యొక్క నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. ఇంతటి ఘోరమైన ప్రమాదం జరిగిందంటే ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమలను సరైన సమయంలో తనిఖీలు చేయకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికి ఇంకా అనేకమంది ఆసుపత్రిలో చావు బ్రతుకుల మధ్య ఉన్నారు అని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రమాదానికి కారణమైన కారణాలు ఏమిటో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమ యజమాన్యంపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రమాణాలు జిల్లాలో ఏ పరిశ్రమలో జరగకుండా అధికారులు తనిఖీలు నిర్వహించి తగు జాగ్రత్తలు వహించే విధంగా యజమానాలకు చెప్పాలని ఆయన అన్నారు. ఆస్పత్రిలో ఉన్న కార్మికుల కుటుంబాలను కూడా యాజమాన్యం ఆదుకోవాలని చనిపోయిన ప్రతి కార్మిక కుటుంబానికి తక్షణమే కోటి రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం

## హాజరైన మంద కుమార్ మాదిగ.ఎం.ఎస్.పి.జాతీయ నాయకులు



సిద్దిపేట:మేజర్ న్యూస్: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలని కోరారు ఎమ్ ఎస్ పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ.గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు మంద కుమార్ మాదిగ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7న సిద్దిపేట జిల్లాలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జండా గద్దెను నిర్మించి జెండా ఎగురవేయాలని అదేవిధంగా గ్రామంలో తమ ఉద్యమానికి సహకరించిన ప్రతి కుల పెద్దని ఈ జెండా పండుగలో భాగస్వామ్యం చేసి వారిని శాలువతో సన్మానించాలని పిలుపిచ్చారు.గతంలో ఎస్సీల కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వ పరంగా ఉన్న సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్న సందర్భంలో ప్రైవేట్ రంగాల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని మరో ఉద్యమానికి తెరలేపారని మందకృష్ణ మాదిగ నిరంతరం బడుగు బలహీన వర్గాల పక్షాన నిలుస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఇన్చార్జ్ మల్లిగారి జిల్లా యాదగిరి,జాతీయ నాయకురాలు జేపీ లత,జిల్లా అధ్యక్షులు పెర్క పరశు రామ్,జిల్లా కో ఇన్చార్జి ముక్కపల్లి రాజు, అధికార ప్రతినిధి చుంచు రమేష్, ప్రధాన కార్యదర్శి సనవల ప్రసాద్,ఉపాధ్యక్షులు జేరిపోతుల లక్ష్మణ్, పిన్నింటి శ్రీహరి,జిల్లా కార్యదర్శి కొలిమి మల్లేశం,సీనియర్ నాయకులు గడిపే బాల నర్సయ్య, నియోజకవర్గ ఇన్చార్జిలు ఎనుగందుల లక్ష్మీ నారాయ ణ,మైసరాములు,బొడిగ మహేష్, ఉబ్బని ఆంజనేయులు,మండల ఇన్చార్జిలు మాట్ల వెంకట్ స్వామి,బత్తుల చంద్రమౌళి,జన్న రవి,మదాసు యాదగి రి,దర్శనం వెంకటేష్,తదితర గ్రామ,మండలాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ అంశాన్ని ఎంపీ కి గుర్తు చేసినందుకు అరెస్టులా?

## - అక్రమ అరెస్టులను ఖండించండి : సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిగారు తన పార్లమెంటు ఎన్నికలలో చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తానని వాగ్దానం చేసి చేర్యాల ప్రాంత చేర్యాల,మద్దూరు, కొమురవెల్లి, దుల్మిట మండలాల ఓట్లతో గెలిచి 15 నెలలు అవుతున్నా, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష ఐనా. రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరిచిపోయాడని ఈరోజు చేర్యాల ప్రాంతానికి అభివృద్ధి కార్యక్రమాల పేరు మీద చేర్యాల కు వస్తున్న సందర్భంగా సిపిఎం పార్టీ గా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి గారికి రెవెన్యూ డివిజన్ అంశాన్నిగుర్తు చేసినందుకు సిపిఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి తగదని, అరెస్టు చేసినంత మాత్రాన రెవెన్యూ డివిజన్ సాధన ను ఆపలేరని ఇప్పటికైనా రెవెన్యూ డివిజన్ ప్రకటించే దాంట్లో రాష్ట్ర ప్రభుత్వంతో ఈ ప్రాంత ప్రజల మనోభావాలను చర్చించి ఈ ప్రాంత ప్రజలకు కిరణ్ కుమార్ రెడ్డి గారు ఇచ్చిన మాట నిలుపుకోవాలని లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజలను మేధావులను, ప్రగతిశీల వాదులను, రెవెన్యూ డివిజన్ కోరుకునే ఇతర రాజకీయ పార్టీలన్నీ కలుపుకొని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఈ పోరాటానికి పూర్తిస్థాయిలో చేర్యాల, కొమ-




రవెల్లి, మద్దూరు, దూల్మిట మండలాల ప్రజలు మేధావులు, ప్రగతిశీల వాదులు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు మద్దతునిచ్చి ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు,అరెస్టు అయిన వారిలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్, సిపిఎం చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, సిపిఎం నాయకులు బోయిని మల్లేశం ,ముస్త్యాల ప్రభాకర్, గొర్రె శ్రీనివాస్, మంచాల నారాయణ, తుప్పతిరాజు, పాక శ్రీనివాస్, గుండ్ల రవీందర్, పండుగ యాదగిరి తదితరులు.

# స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను వీరశైవ లింగాయత్ భవన్ భూమి పూజ కార్యక్రమానికి ఆహ్వానించిన సమాజ బాధ్యులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : వీరశైవ లింగాయత్ భవన్ కాశీపూర్ భూమి పూజ మరియు మొక్కలు నాటే కార్యక్రమం జూలై 06 వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు జరగబోయే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను ఆహ్వానించిన సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ భవన్ భూమి పూజ కార్యక్రమానికి తప్పకుండా పాల్గొంటానని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గాంధీగా రాజు, సమాజ పెద్దలు శివప్రసాద్ , మాజీ సర్పంచ్ వీరేశం, కార్యదర్శి రమేష్ ,యూత్ అధ్యక్షులు బుగ్గన్న గారి మల్లికార్జున్ , ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, అశోక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పట్లొల్ల అరుణ, కార్యదర్శి గొర్రెగట్టు శారద, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయా

## జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బాలాజీ నగర్ లో అగ్నిమాపక కేంద్రానికి కేటాయించిన స్థలం పూర్తిగా చెత్తాచెదారానికి గురవుతోందని మున్సిపల్ అధికారులు స్పందించి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు చొరవ చూపాలని ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం గతంలో సర్వే నెంబర్ 284లో ఒక ఎకరా స్థలం కేటాయించడం జరిగిందన్నారు. పారిశ్రామిక వాడలో పెద్ద సంఖ్యలో రసాయన పరిశ్రమలు నెలకొన్నాయని అనుకోకుండా జరిగే ప్రమాదాలను తక్షణమే నివారించే విధంగా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడం తప్పనిసరి అన్నారు. ఇటీవల జరిగిన శిగాచి పరిశ్రమ ఘటన నుంచైనా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. గతంలో కూడా బొల్లారం పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమల్లో పెక్కు సంఖ్యలో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ప్రాణనష్టం ఆస్తి నష్టం సంభవించక ముందే కళ్ళు తెరిచి కేంద్రం ఏర్పాటుకు ముందడుగు వేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తే పారిశ్రామిక వాడితో పాటు చుట్టుపక్క పారిశ్రామిక వాడల్లో సైతం నష్ట నివారణ చర్యలను త్వరితగతిన తీసుకునే అవకాశం ఉంటుందని ఈ దిశగా అధికారులు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# రెస్టారెంట్, దాబా హెూటళ్ల యజమానులకు అవగాహన

తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తూప్రాన్ లోని లింగారెడ్డి గార్డెన్స్ హెూటల్ యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా డాబా, రెస్టారెంట్, హెూటళ్ల యజమానులకు సూచన ప్రాయంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ అవగాహన కల్పించారు. ముఖ్యంగా రాత్రుల్లో చోరీకి పాల్పడే ముష్కరులు దాబలను, రెస్టారెంట్, హెూట్టలను ఆసరా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారని, మీరూ చట్టానికి అనుకూలంగా ఉంటూ సహాయ సహకారాలు అందించాలని నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా ముష్కరుల యొక్క కార్యచరణను పసిగట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. చట్టానికి విధేయత ఉంచి మాకు సమాచారం ఇవ్వాలని, మీ కార్యాచరణ ద్వారా క్రైమ్ ను నిరోధించవచ్చని తెలియచేసారు. రాత్రుల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులకు కల్తీలేని మంచి ఫుడ్ ను ఏర్పాటు చేయాలి, దాభాలలో మందు విక్రయాలు చేయరాదని హెచ్చరించారు, దాభాల నిర్వహణ రాత్రి 11 వరకు నిర్వహించాలని ధాభాల వద్ద గాంజా అమ్మకాలు జరుగుతున్నాయని అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలి లేని పక్షంలో ఎవరైనా చట్ట నిభందనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు ఉంటాయని



సూచన ప్రాయంగా డిఎస్పీ నరేందర్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సిఐ రంగ కృష్ణ, ఎస్ఐ శివానందం, నర్సాపూర్ సిఐ, రామయంపేట్ సిఐ, డివిజన్ పరిధి ఎస్ఐ లు ఉన్నారు.